31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 05 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# సీఎం సిరిసపల్లికి రావాలి : బండిసంజయ్

## - కేంద్ర మంత్రి బండి సంజయ్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 4 :** హుజురాబాద్ లో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ ను తాను మొదటి నుండి వ్యతిరేకిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తర్వాత తానే దాన్ని ఖండించానని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం ఆయన సిరిసపల్లి సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణానికి కారణం కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలేనని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ లో జరుగుతున్న -2లో

# దళిత సాధికారతకు సిడిఎస్ కీలక వేదిక

- సిడిఎస్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఎప్రిల్ 04 :** బొరబండలోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ (సిడిఎస్ ) దళితుల సమగ్ర అభివృద్ధికి ముఖ్య వేదికగా నిలు స్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి సిడిఎస్ ను సందర్శించి, కేంద్రంలోనున్న సదుపాయాలు, కార్యకలాపాల ను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర భవననిర్మాణం, అందుబాటులో నున్నసదుపాయాలు, నిర్వహిస్తున్న కార్యక్ర మాలపై సిడిఎస్ చైర్మన్ మల్లే పల్లి లక్ష్మయ్య వివరించారు. పార్కింగ్ సౌకర్యాలు, కామన్ హాల్, డైనింగ్ హాల్, పరిపాలన కార్యాల యాలు, ఆధునిక డిజిటల్ క్లాస్ రూమ్‌లు, డిజిటల్, ఫిజికల్ లైబ్రరీలు, మీడియా రూములు, శిక్షణార్థు ల వసతి గదులు, అత్యా ధునిక ఆడిటోరియం, దళిత్ మ్యూజియం వంటి విభాగాలను మంత్రిప్రత్యక్షంగాపరిశీలించారు. గత 26 సంవత్సరాలుగాదళితులు, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం సిడిఎస్ చేపట్టిన పరిశోధ నలు, శిక్షణా కార్యక్రమాలు, అవగా హన కార్యక్రమాలు, విధాన సూచన లపై లక్ష్మయ్య వివరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు,ప్రొఫెసర్ లింబాద్రి, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూ ర్తి, తిప్పర్తి యాదయ్య తదితరులు కూడా కేంద్ర కార్యకలాపాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రభుత్వ సహకారంతో చేపట్టా ల్సిన పలు కీలక కార్యక్రమాలపై ప్రతిపాద నలు మంత్రికిసమర్పించారు. ముఖ్యంగా దళిత యువతకు నైపుణ్యాభి వృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన, యుపిఎస్సి, టీజిపిఎస్సి వంటి పోటీ పరీక్షలకు కోచింగ్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల పర్యవేక్షణ, భూహక్కుల పరిరక్షణ, సామాజిక,ఆర్థిక పరిశోధనలు, మహిళలు, యువతకు నాయకత్వాభివృద్ధి కార్యక్రమాలు, మ్యూజియం అభివృద్ధి, దళిత సాహిత్య డిజిటలైజేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడ్వాన్స్‌డ్ ఆర్కైవ్స్ స్థాపన వంటి అంశాలను ప్రతి పాదించారు. ఈ కార్యక్రమాల అమలుకు రూ.15 కోట్ల ఎండో మెంట్ ఫండ్ మంజూరు చేయా లని విజ్ఞప్తి చేశారు.మంత్రి అడ్లూరి సిడిఎస్ పనితీరును ప్రశంసిస్తూ, దళిత -2లో



## పంటకు బీమా లేదు...

# ప్రభుత్వం నుంచి పరిహారం లేదు

- పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- ఎకరా రూ.20 వేల నష్టపరిహారం అందించాలి
- ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 4:** ప్రకృతి వైపరీత్యంతో మొక్కజొన్న, మామిడి పంట నష్టపోయిన రైతులకు పంటకు బీమా చేయలేదు ప్రభుత్వ నుండి పరిహారము అందడం లేదని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, మామిడి పంటలకు భీమ పథకం అమలు లేనందున పకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని -2లో





## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేయాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు లాభదాయక మైన పంటలను సాగు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శని వారం తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్, కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల వ్యవసా య మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మా ట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నా అన్ని సంక్షేమ పథకా లను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 46 వేల ఎకరాల్లో, నియోజక వర్గంలో 14 వేల ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేశారని, రైతులకు ఇబ్బంది -2లో

## ట్రాన్స్‌జెండర్‌లకు

# నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఎప్రిల్ 04 :** తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్‌లు సామాజికంగా ఆర్థిక సాధికారత సాధించే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని శనివారం హైద్రాబాద్ గచ్చిబౌలి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్లో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ట్రాన్స్‌జెండర్‌లకుగౌరవప్రదమైన జీవనాన్ని అందించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టి నట్లు తెలిపారు.ఇప్పటికేట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, -2లో



## వ్యక్తి మిస్సింగ్,కేసు నమోదు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, ఏప్రిల్ 04 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి లక్ష్మీకాంతం (60) అనునతడు శనివారం ఉదయం 7గంటల సమయం లో ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగిరాలేదని,దీనితో కుటుంబ సభ్యులు, బంధువు లు చుట్టు పక్కల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో అతని కుమారుడు తిప్పర్తి సంతోష్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసునమోదు చేసిన ట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.వ్యక్తి ఆచూకీ తెలిస్తే ఎస్సై అఫ్ పోలీస్ ఫోన్ 8712656827,సిఐ అఫ్ పోలీస్ ధర్మపురి ఫోన్ 8712656817సంబర్ధకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### -కలెక్టర్ చిత్రా మిశ్రా




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4:** ఆదివారం జిల్లా యంత్రాంగం తరపున నిర్వహించనున్న స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నేపథ్యంలో శనివారం రాత్రి కరీంనగర్ ప్రభుత్వ ప్రధానాస్పత్రి సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తగిన సూచనలు చేశారు. జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో పక్కాగా వ్యవహరించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఘనంగా జయంతి వేడుకలను అందరి సహకారంతో జరుపుకుందామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9-00 గంటలకు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద పూల మాల అలంకరణ ఉంటుందని పేర్కొన్నారు. ఆ తర్వాత జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## దళిత సాధికారతకు సిడిఎస్ కీలక వేదిక

**మొదటి పేజీ తరువాయి...** సాధికారతకు ఇది ఒక సమగ్ర వేదిక. ఇక్కడి మౌలిక వసతులు, పరిశోధనా సామర్థ్యం ప్రభుత్వానికి కూడా ఉపయోగపడగలవన్నారు. ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ముందుకు తీసుకెళ్తా నని హామీ ఇచ్చారు.ఈ అంశం పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహా, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, కేంద్రం ద్వారా అవసరమైన మద్దతు అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కేంద్ర అభివృద్ధి అంశాలను వివరించి తగిన నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తానన్నారు.సిడిఎస్ ను శిక్షణ, పరిశోధనా కార్యక్రమాల నోడల్ సంస్థగా అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. దళిత వర్గాలకు విద్యే ప్రధాన బలమని మంత్రి అడ్లూరి పేర్కొంటూ నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నారని,ఇటీవల ఉస్మాని యా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యాభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకోవడం, బడ్జెట్లో తగిన నిధుల కేటా యింపు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు

# నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన

**మొదటి పేజీ తరువాయి...**మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండ ర్‌లను నియమించినట్లు గుర్తుచే శారు. ప్రస్తుతం స్వయం ఉపాధికి దోహదపడే లా మూడు ముఖ్య రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్ డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రోన్ పైలట్ శిక్షణల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించ నున్నామని పేర్కొన్నారు.మారుతి డ్రైవింగ్ స్కూల్ సహకారంతో డ్రై వింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్ల డించారు.డ్రోన్ టెక్నాలజీ ప్రాధా న్యం రోజురోజుకూ పెరుగుతుం దని, ఫోటోలు, వీడియోలు చిత్రీకర ణతో పాటు వ్యవసాయంలో రసా యణాల పిచికారీ, వివాహాలు, ఇతర ఈవెంట్‌లలో విస్తృతంగా వినియోగం పెరిగిందని మంత్రి వివరించారు. ఈ శిక్షణతో ట్రాన్స్ జెండర్‌లు భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ముందుకు సాగవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొత్తం 91 మంది ట్రాన్స్‌జెండర్‌లు లబ్ది పొందనుండగా,రూ.17.72 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు ఉపాధి అవకాశా లపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సహాయం చేయడం మాత్రమే కాదు,అవకాశాలను సృష్టించ డం లక్ష్యంగా ముందుకు సాగుతుందని, వాగ్దానాలు కాదు, అమలుద్వారా నమ్మకం కల్పిస్తున్న ట్లు మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగాలని, వారిని ఓటర్లుగా కాకుండా భాగస్వా ములుగా గుర్తిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం,ఆర్థికబలం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్ సమాజానికి మంత్రి అడ్లూరి సందేశం ఇస్తూ, "మీ ప్రతిభే మీ భవిష్యత్తు. శిక్షణను అవకాశంగా మలచుకుని స్వయం ఉపాధితో ఆత్మ గౌరవ జీవితం సాగించేందుకు ప్రభుత్వం మీవెన్నం టేఉంటుందని పిలుపునిచ్చారు. తెలంగాణ మోడల్ ప్రత్యేకత అన్ని వర్గాలకు సమాన అవకాశాలుకల్పిం చడం, నైపుణ్య భివృద్ధి ద్వారా స్థిర జీవనోపాధి అందించడం, సామా జిక సమాన త్వానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నా రు.ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో మహిళాశిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, పిడబ్ల్యుడిఎస్,టీజీపి డైరెక్టర్ శైలజ, ఎన్ఐటిఎమ్ఎం డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, తెలంగాణ రాష్ట్ర ఏవియేషన్ అకాడమీ సెక్రటరీ సిఈఓ కెప్టెన్ ఎస్.ఎన్. రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ ఐపీస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరగానే సానుకూలంగా స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు చేశారన్నారు. కేంద్రం మద్దతు ధర 2400 పెట్టినా కేంద్రం మొక్కజొన్నను కొనుగోలు చేయటం లేదని, మొక్కజొన్న పంట కేంద్రం కొనుగోలు చేసి మద్దతు ధర అందజేయాలన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులు ఒకే రకమైన వరి లాంటి పంట కాకుండా ఇతర పంటల సాగుపై మొగ్గు చూపాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు తో లాభదాయకమని, టన్నుకు రూ.23 వేల తో రైతుకు లాభం కలుగుతుందన్నారు. అంతర్ పంట గా కోకో పిట్ సాగు చేయవచ్చని, ఫామ్ ఆయిల్ పంట సాగు తో ఫామ్ ఆయిల్ ధర నేడు బంగారంలా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్ లో రూపాయి విలువ తగ్గిందని, మన దేశంలో 1 లక్ష కోట్ల ఆయిల్ దిగుమతులు జరుగుతున్నాయని, ఇతర పంటల సాగు పై రైతులు ఆలోచన చేయాలని, దేశం పై దిగుమతుల భారం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి ప్రకాష్, డిపివో భాస్కర్, మార్క్ ఫెడ్ డిఎం హబీబ్, తహసిల్దార్ రామ్మోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, చిక్కుల భూమయ్య,మహేశ్వర్ రావు, బాలే శంకర్, సురేందర్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ లు,కౌన్సిలర్ లు,సర్పంచులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటకు బీమా లేదు...

## ప్రభుత్వం నుంచి పరిహారం లేదు

**మొదటి పేజీ తరువాయి...** అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు కలిగే రైతు భరోసాను ఆంక్షలు లేకుండా ఎకరాకు 6000 అందించి రైతులకు అండగా నిలవాలని సూచిం చారు. ఆరుతడి పంటలను ప్రోత్సహి స్తున్న ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఇటీవల ఇబ్రహీంప ట్నంలో ప్రారంభించి తూకం కు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తూకం వెయ్యడంలో జాప్యం జరుగుతుంద న్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర పొందేందుకు ఆరుతడి పంట రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతు బీమా పథకంతో 60 లక్షల మంది రైతులకు బీమా వర్తిస్తుం దని అన్నారు. రైతు బీమా సౌకర్యం పొందలేని కుటుంబాలకు ఇందిరమ్మ సమగ్ర కుటుంబ బీమా పథకం యజ మానికి కాకుండా కుటుంబాన్ని యూనిట్ గా చేసుకొని కోటి 10 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు దారులు బీమా అందించాల న్నారు. ఏప్రిల్ 15 రైతుల పంటలకు ఎస్సారెస్పీ నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి రాజా రెడ్డి, గుర్రం మహేందర్ గౌడ్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, సర్పంచ్ సంతోష్, నాయకులు చింతలపెల్లి గంగా రెడ్డి, బత్తిని భూమయ్య,కొయ్యేడి మ హిపాల్, గంగాధర్, దివాకర్, మొబిన్,మంద రమేష్, మున్ను, షాకీర్, ఖలీల్,రాజీవ్, శివ, రాజారెడ్డి, హరీష్,రాజేందర్ తదిత రులు పాల్గొన్నారు.

## సీఎం సిరిసపల్లికి రావాలి :

# బండిసంజయ్

**మొదటి పేజీ తరువాయి...** ఆందోళనలను గుర్తించి వెంటనే ప్రభుత్వం దాన్ని జనావాసాలు లేని చోటుకు మార్చాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా బిజెపి కచ్చితంగా ఉద్యమిస్తుందని ప్రజల ఆరోగ్యమే తనకు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల భయంకరమైన కాలుష్యం, పర్యావరణానికి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు.

**ఆరు గ్యారెంటీలు ఎక్కడ?**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలు అమలు కావడంలేదని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్ ను స్వీకరించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు కావడంలేదని తాను నిరూపిస్తానని.. అమలు అవుతున్నాయని ముఖ్యమంత్రి నిరూపించగలరా అని ఆయన ప్రశ్నించారు? ముఖ్యమంత్రి కేరళలో ఎన్నికల ప్రచారానికి డబ్బులు పంపుతున్నారని బండి విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ పంజల మనోజ్, తూర్పాటి రాజు, గంగిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల 19వ వార్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ పోల్ ఏర్పాటు

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 04 :** కోరుట్ల పట్టణంలోని 19వ వార్డులో శనివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ పోల్స్ ఏర్పాటు చేశారు దీంతో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే ఈ సమస్యను గుర్తించిన స్థానిక కౌన్సిలర్ మహ్మద్ మోసిన్ వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు



జరిపారు.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో వార్డుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు కరెంట్ పోల్ మంజూరు చేయించారు ఈ నేపథ్యంలో శనివారం కౌన్సిలర్ మహ్మద్ మోసిన్ స్వయంగా దగ్గరుండి విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణలో ట్రాన్స్‌ఫార్మర్ మరియు కరెంట్ పోల్స్ ఏర్పాటు పనులను పూర్తి చేయించారు. దీంతో 19వ వార్డు ప్రజలు లో-వోల్టేజీ



సమస్య నుంచి ఉపశమనం పొందగా కౌన్సిలర్‌కు వార్డ్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మీకు మంత్రి పదవి ఇచ్చి ఉంటే రాజీనామా చేసే వారా.?

## -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విమర్శలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే పార్టీని వీడేవారా అని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎవరిని మీరు ఊరి పొలి మేర దాటనివ్వలేదని ఆరోపించారు. శనివారం జగిత్యాలలో నందయ్య విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా అవ్వకముందు కాంగ్రెస్ పార్టీ కొన ఊపిరితో వెంటిలేటర్ పై ఉందని, దాన్ని రేవంత్ రెడ్డి ప్రాణాలతో బ్రతికించారని జీవన్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. నాలుగు



దశాబ్దాలుగా తాను మీ వెంటే ఉన్నా, పార్టీ ఎన్నడు మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు, గౌరవంగానే చూసిందన్నారు. మీరు ఏ కార్యకర్తను కూడా ధరూరు శివారు దాటినివ్వలేదని ఆరోపించారు. గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మీరు నేడు కాళేశ్వరం లేకపోతే తెలంగాణనే లేదనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని నందయ్య ప్రశ్నించారు. కేవలం నెల రోజులలోనే బిఆర్ఎస్ పార్టీపై మీకెందుకు ఇంత ప్రేమ వచ్చిందన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి.. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా..?అని నందయ్య నిలదీశారు. మీకు ఎమ్మెల్సీ రెన్యువల్ చేసి మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా..? మీరే మంత్రి పదవి నాకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన మాట వాస్తవం కాగా అని ప్రశ్నించారు. మీ అనుచరులు డిసిసి అధ్యక్షుడు 20 లక్షలకు కౌన్సిలర్ టికెట్ అమ్ముకున్నాడని విమర్శిస్తే మీరు ఎందుకు వారించలేదని, నాలుగు దశాబ్దాలుగా నా నిబద్ధత మీకు తెలియదా..అని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో మీరు కలిసి పని చేయాలని కోరుతున్నామని నందయ్య అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి గిరి నాగభూషణం, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, రవీందర్ రావు, పిప్పరి అనిత, భీరం రాజేష్, ముకేశ్ ఖన్నా,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బోయిన పెల్లి ప్రశాంత్ రావు, పిట్ట ధర్మరాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూకపెల్లి డబుల్ బెడ్రూం కాలనీకి

# బస్సు సౌకర్యం కల్పించాలి

**చురకలు విలేకరి, జగిత్యాల,ఏప్రిల్ 4 :** నూకపెల్లి డబుల్ బెడ్రూం కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ శనివారం మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008 లోఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 4వేల మందికి ఇంటినిర్మాణం చేపట్టాల ని ఒక్కొక్కరికి 70 గజాల స్థలాన్ని, రూ.70 వేల ఆర్థిక సాయాన్ని అందించిందని, కొందరు తమ ఇళ్ళను పూర్తి చేసుకోగా, మరికొందరు వివిధ దశల్లో తమ పనులు నిలిచి పోవడంతో పూర్తి చేసుకోలేదని, 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో 4520 ఇళ్లను నిర్మించి, మూడేళ్ల క్రితం లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించిందని, మూడేళ్ల నుండి ఇప్పటి వరకు నూక పెల్లి డబుల్ బెడ్రూం కాలనీకి రవాణా



సౌకర్యం కల్పించకలేకపోయారని, నూకపెల్లి నుండి జగిత్యాలకు వేళ్లడానికి 7నుండి 8 కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రతిరోజు నూక పెల్లి నుండి జగిత్యాలకు రావడానికి ఒక్కొక్క కుటుంబానికి రూ.200 ఖర్చు అవుతుందని తెలిపారు. నూకపెల్లిలో ప్రతి రోజు మూడు సార్లు బస్సు రవాణా సౌకర్యం అయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని లేఖలో పేర్కొన్నారు.

## క్రీడలతో మానసిక,

# శారీరక ధారుడ్యం పెంపొందుతుంది



## -సాటా అధ్యక్షుడు మల్లేశన్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** క్రీడలతో మానసిక, శారీరక ధారుడ్యం పెంపొందుతుందని సాటా అధ్యక్షుడు మల్లేశన్ అన్నారు. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో హైద్రాబాద్ కు చెందిన నయీం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో గోల్డెన్ సిసి జట్టు 15 ఓవర్లలో 204 పరుగులు సాధించగా, ఈజెఎసి సిసి జట్టు 15 ఓవర్లలో 202 పరుగులు సాధించగా, 2 పరుగులతో గోల్డెన్ సిసి జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా సాటా అధ్యక్షుడు మల్లేశన్ మాట్లాడుతూ హైద్రాబాద్ కు చెందిన నయీం 2016 నుండి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని, ఎప్పుడు తమ తమ పనుల్లో ఉండే ప్రవాస భారతీయులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి ఆటవిడుపు కల్గిస్తున్నారని కొనియాడారు. అనంతరం విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫిలను అందించారు.ఈ కార్యక్రమంలో సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ, తేజా, జట్టు సభ్యులు పాల్గొన్నారు.

# కేసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం



**చురకలు విలేకరి,గొల్లపల్లి,ఏప్రిల్ 4 :** గజ్వేల్లోని మాజీ సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గమని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆవారి చందు అన్నారు. శనివారం గజ్వేల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికి సహించరని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తుందని, కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలా పని చేయాలన్నారు.

# జగిత్యాలలో రన్ ఫర్ జీసస్



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 4 :** జగిత్యాల పట్టణంలో శనివారం జగిత్యాల క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని పట్టణంలోని అన్ని ప్రముఖ పురవీధుల గుండా నిర్వహించారు.గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్ధాన సందేశాన్ని చాటిచెప్పడానికి, ప్రపంచ ఐక్యత, శాంతిని కోరుతూ చేపట్టిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.అనంతరం పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రపంచశాంతి కొరకు ఇలాంటి ర్యాలీలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు.ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ర్యాలీని పర్యవేక్షించారు.

# నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 4 :** మెట్ పల్లి మండల రంగారావుపేట, కేసీఆర్ తండా గ్రామాల్లో వేసవి దృశ్య గ్రామంలో నీటి కొరత ఏర్పడటంతో ముందస్తు కార్యాచరణలో భాగంగా నీటి కొరత లేకుండా మిషన్ భగీరథ నీటిని అందించాలని సర్పంచ్ బాలరాజు సంబంధిత అధికారులను కోరగా శనివారం మిషన్ భగీరథ డిఈ,ఏఈ రాజేందర్ గ్రామాన్ని పర్యవేక్షించి నీటిని అందించడానికై సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు.అనంతరం సర్పంచ్ గుర్రం బాలరాజు ఆధ్వర్యంలో రోజురోజుకు పేరుగిపోతున్న ఎండలకు ముందు జాగ్రత్తగా ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలకు ప్రథమ చికిత్స కిట్టు అందజేసి కూలీలకు అరటి పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవవేణి పెద్ద రాజన్న,వార్డ్ సభ్యులు చొప్పరి సంజీవ్, తెడ్డు వెంకటేష్,సంఘం జగదీష్,మరియు కార్యదర్శి కళ్యాణ్,ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ్,ఏఎన్ఎం భాగ్యలక్ష్మి,సుమలత, సుధావేణి మమత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు వార్డు సభల పేరుతో ప్రజాధనం వృధా

**-సమస్యలకు పరిష్కారం లేని సభలు ఎందుకు...?**
**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఏప్రిల్ 4 :** గ్రామ సభలు వార్డు సభల పేరుతో ప్రజాధనం వృధా అని, సమస్యలకు పరిష్కారం లేని సభలు ఎందుకని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామసభలు,వార్డు సభలు ఎందుకోసం, ఎవరి కోసం అని ప్రశ్నించారు.గతంలో ప్రజాపాలన పేరు మీద దరఖాస్తులు తీసుకొని ఒక్కదాని కూడా సమస్యకు పరిష్కారం దొరికిందా అని ఆమె అన్నారు.గ్రామసభలు వార్డు సభలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని,కానీ ఏదో నామమాత్రంగా సభలు నిర్వహించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ఏ ఒక్క హామీ అయినా అమలు అయిందా అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పెన్షన్లు రుణమాఫీ రైతుబంధు కళ్యాణలక్ష్మి మొన్న జరిగిన గ్రామసభల్లో చెప్తున్నారన్నారు.ఇచ్చిన హామీలు వందరోజులు అమలు చేస్తా అన్నప్పటికి ఇంతవరకు ఒక్కటి కూడా అమలు కాలేదు అని అన్నారు.గ్రామసభలు పెట్టడానికి అధికారులు,ప్రజాప్రతి నిధులు వెనుకడుగు వేస్తున్నారని ఎందుకంటే ఒక హామీ కూడా అమలు చేయలేదు ప్రజలకు ఏమి జవాబు చెప్పాలని.మార్పు మార్పు అని రేవంత్ రెడ్డి గెలిపిస్తే తెలంగాణలో ఏం మార్పు వచ్చిందని అన్నారు.ఎంతమంది ఆడబిడ్డలకు మహాలక్ష్మీ పతకం కింద రూ.2500,కళ్యాణలక్ష్మి కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు చెక్కు ఇచ్చారు అని అన్నారు.విద్య భరోసా కింద ఐదులక్షల పథకం జగిత్యాల నియోజకవర్గంలో ఎంత మంది విద్యార్థులకు అమలైందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ కేసీఆర్ కావాలని ఎమ్మెల్యే ని గెలిపించుకుంటే గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కావాలని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉన్నప్పుడే సభలు నిర్వహించాలని అర్జీలు పెట్టుకుంటే సమస్యకు పరిష్కారం దొరికే విధంగా ఉండాలని అన్నారు.వార్డు సభలు గ్రామసభలు గందరగోళంగా ఉన్నాయని అన్నారు. కేసిఆర్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప ఈ రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదు అని అన్నారు.రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తూ తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాడని చెప్తున్నారని,తెలంగాణలోని కొడంగల్ నియోజకవర్గానికి వచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేశాం అని చెప్పే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని దావ వసంత ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకోడుతున్నారని ప్రజలలో అతి తక్కువకాలంలో వ్యతిరేకత సాధించు కున్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కాంగ్రెస్పార్టీ అని అన్నారు.గ్రామసభలో వార్డ్ సభల పేరిట కొత్త నాటకం తెరలేపోయారని,దానివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వ ధనం వృధా అవుతుంది అని అన్నారు. మోసపూరిత మాటలకు ప్రజలు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.వార్డు సభల పేరిట ప్రజల దృష్టి మళ్లించి డైవర్షన్ పాలిటిక్స్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణను 10సంవత్సరాలు కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తే తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తెలంగాణఅభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అయ్యాయి అని గ్రామసభలో వార్డుసభలో ఉంచా ల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటది అని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో ప్రజల గొంతుకై ప్రభుత్వాన్ని ఎల్లవేళలా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.


# డంపింగ్ యార్డ్ ను నిరసిస్తూ హుజురాబాద్లో పాత్రికేయుల దీక్షలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 4 :** హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద జరుగుతున్న దీక్షలో భాగంగా శనివారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దీక్షలు చేశారు. జేఏసీ పోరాటానికి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ నిర్మాణంతో హుజురాబాద్ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. ప్రజల, రైతుల, పిల్లల, పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రభుత్వం వెంటనే డంపింగ్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పాత్రికేయులు కచ్చితంగా ప్రజలపక్షాన నిలబడతారని పోరాడ తారని ఆయన అన్నారు. ప్రజల ఆకాంక్షలను హక్కులను గుర్తించి ప్రజలకు చేరవేసే బాధ్యత పాత్రికేయుల పై ఉందని గుర్తుచేశారు.హుజురాబాద్ లో సబ్బండ వర్ణాలు డంపింగ్ యార్డు కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరావాలని ప్రజల మానసిక ఆందోళన దృష్టిలో పట్టుకొని వెంటనే దాన్ని రద్దు చేయాలని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికేయుడు కోరెం సుధాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కామని రవీందర్, పాత్రికేయులు గడ్డం ధర్మారెడ్డి, సత్యరాజ్, కిరణ్ కుమార్, మక్సుద్ , భరణి, తిరుపతి, శ్రీధర్, పడాల రమేష్, ఫహీం, స్వామి, రజినీకాంత్, నరసింహారెడ్డి, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

**-సీపీ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 :** కరీంనగర్ పోలీస్ కమి షనరేట్ పరిధిలో ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు విధానం అమలు, అవగాహన మరియు సమర్థవంతమైన నిర్వహణపై సీపీ గౌష్ ఆలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనరేట్లోని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బాధితులకు సులభంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానం అత్యంత ప్రాముఖ్య మైనదని తెలిపారు.మహిళలు, చిన్నారు లు, వృద్ధులు మరియు ఇతర బాధితులు పోలీస్ స్టేషన్కు రాకుండా వారి నివాసం లేదా సంఘటన స్థలంలోనే ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా వేగవంతమైన న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ విధానంలో భాగంగా,సంఘటన సమా చారం అందిన వెంటనే స్పందించాలని ,బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించాలని సీపీ తెలిపారు.ప్రారంభ స్టేట్మెంట్ను అక్కడే నమోదు చేయాల న్నారు.ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించాలని అధికారులకు సూచించారు.మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల విషయంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరి అని, అలాగే ప్రతి కేసులో SOPలను ఖచ్చితంగా పాటించాలని సీపీ అధికారు లను ఆదేశించారు.ఈ సమావేశంలో సీసీఆర్బి ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్లు సరిలాల్,రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీపీ కోరారు.

## శానిటేషన్ సిబ్బందికి నిత్యావసరాల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్,ఏప్రిల్ 4 :** గ్రామ శుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికుల సేవలు ఎంతో గొప్పవని సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ అన్నారు.శనివారం మండలంలోని జగ్గసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ సాయి గౌడ్ (జగన్) ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందిని శాలువాలతో సత్కరించి వారికీ రోజువారీ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇందులో ఉపసర్పంచ్ లక్క చిన్నయ్య, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, వార్డు సభ్యులు అజహరోద్దీన్, సాయమ్మ,సురేష్,లక్ష్మి, రమేష్,బావాయి,రాజేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహణ


**-ప్రెసిడెంట్గా తోట ఆంజనేయులు ఎన్నిక**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 04 :** కోరుట్ల బార్ అసోసియేషన్ (దీూఖ) ఎన్నికలు శనివారం శాంతియుత వాతావరణంలో నిర్వహించబడ్డాయి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారు లుగా ఎం.డి. ముబీన్ పాషా గోసికొండ సురేష్ చింత సూర్యనారాయణ ప్రసాద్ వ్యవహరించారు ఎన్నికల ఫలితాల్లో ప్రెసిడెంట్ తోట ఆంజనేయులు జాయింట్ సెక్రటరీ కడకుంట్ల దినేష్ ట్రెజరర్ చింతకింది ప్రేమ్ కుమార్ స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్ కుమార్ లైబ్రరీ సెక్రటరీ రసబత్తుల రాజశేఖర్ కొన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వైస్ ప్రెసిడెంట్ అంబల్ల నాగ నిర్మల జనరల్ సెక్రటరీ సుతారి శ్రీనివాస్ కల్చరల్ సెక్రటరీ ఎం.డి. ఫసీయొద్దిన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అదేపు వినోద్ కుమార్ తౌకల రమేష్ చిలువేరి రాజ్శేఖర్ వాసాల (చాప) వందన మద్దెల రోజా జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చిట్యాల శివ కుమార్ సర్భాజ్ పాషా కె. వివేక్ పి. ఉమ టి. శ్రావణి ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కాసుల పావని నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపారు.

## రైతు మహా గర్జన విజయవంతం చేయండి

**-కేంద్రమంత్రి బండి సంజయ్ని కలిసిన ప్రజా సంఘాల జాతీయ నేత పోలాడి రామారావు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 4 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28న రాష్ట్రస్థాయి రైతుల మహాగర్జన సమరభేరి సభ విజయ వంతం చేయాలని ప్రజా సంఘాల జాతీయ నేత పోలాడి రామారావు పిలుపు నిచ్చారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిశారు.కరీంనగర్ సభకు మద్దతు నివ్వాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గించారని,కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని,సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు ఇవ్వడం లేదని విమర్శించారు.రెడ్డి కార్పొరేషన్ నామమాత్రంగానే ఏర్పాటు చేశారని నిధులు ఇప్పటివరకు ఇవ్వలేదని,రైతు బీమాను 70 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.

# బాల్యంలోనే ఉత్తమ బాల సాహిత్యం అందించాలి

**-ప్రముఖ బాలసాహిత్య రచయిత, పరిశోధకులు డా.వాసరవేణి పర్శరాములు**



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 04 :** బాల్యంలోనే ఉత్తమ బాల సాహిత్యం అందించాలి.(బాలసాహిత్య కార్యశాల) బాల్యంలోనే ఉత్తమ బాల సాహిత్యం అందించి బాల్యాన్ని చక్కగా తీర్చి దిద్దాలనీ, భవిష్యత్తులో ఉత్తమ పౌరసమాజం నిర్మించబడుతుందనీ, బాలలు రచయితలుగా, సమాజ నిర్మాతలుగా రాణించాలని ప్రముఖ బాలసాహిత్య రచయిత, పరిశోధకులు డా.వాసరవేణి పర్శరాములు అన్నారు. తేదీ 04-04-2026న సింగారం ప్రాథమిక పాఠశాలలో ఉదయం 11.00లకు " బాలల గేయ రచన" పై కార్యశాల నిర్వహించారు. బాలసాహిత్య రచయిత డా.వాసరవేణి పర్శరాములు బాలలు ప్రతి ఒక్కరు పాటలు, కవిత్వం రాయవచ్చుననీ,పిల్లలకు అందుబాటులో ఉన్న అమ్మ,నాన్న, గురువులు, ఇల్లు, పాఠశాల, రైతు, కూలీ, పంటలు, చదువు పిల్లలకు సంబంధించిన అన్ని కోణాల్లో స్పందించి గేయాలు, కవిత్వం రాయవచ్చునన్నారు.బాల్యం అమూల్య మైనదనీ చక్కగా మలుచుకోవాలనీ, నైతిక మానవతావిలువలు పెంపొందించుకోవాలని,తల్లిదండ్రులను, గురువులను,పెద్దలను గౌరవించాలనీ, భవిష్యత్తులో మేధావులుగా, సమాజం నిర్మాతలుగా రాణించాలని అన్నారు. తాను ప్రాథమిక విద్య ఈ పాఠశాలలోనే చదివాననీ, చక్కగా చదువాలన్నారు. ఈ సంవత్సరం పిల్లల రచనలతో పుస్తకం తేవాలని తనవంతు సహకారం ఉంటుందన్నారు.మాతృ తెలుగు భాషలో పఠనం, లేఖణంలో రాణించిన 29 విద్యార్థులను "తెలంగాణ తెలుగు భాష సంఘం"యొక్క ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. టీచర్లను సన్మానించారు. అనంతరం స్కూల్ హెచ్.ఎం& స్టాఫ్ పర్శరాములును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్త తెలుగు యూనివర్సిటీ బాలసాహిత్య కీర్తి పురస్కార గ్రహీత డా.వాసరవేణి పర్శరాములు,సింగారంగ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనిమేని యెల్లారెడ్డి, ఉపాధ్యాయులు బొల్లి నవీన్, వాసరవేణి దివ్య, గొల్లపల్లి వనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడాకారిణిని అభినందించిన ప్రభుత్వ విప్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఏప్రిల్ 4 :** అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు.ఎలిగేడు మండలం,సుల్తానపూర్ గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్-1లో ఫైనల్లో మిక్స్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా శనివారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి చికితని శుభాకాంక్షలు తెలిపి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వాహనాల తనిఖీలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 4 :** కమాన్‌పూర్ పోలీసులు శనివారం రోజున భారీగా వాహనాలతానికీలను నిర్వహించారు.కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ కమాన్ వద్ద వాహనాలతానికి నిర్వహించారు.ఇటీవలే సైన్స్ మ్యాచింగ్ దొంగతనాలు దొంగ నోట్ల ముఠా సంచారంతో ముందస్తుగా వాహనాల తనిఖీలను చేశారు.అలాగే వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలను డ్రైవింగ్ లైసెన్సులను ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలని పోలీసులు కోరారు. ఈ వాహనాల తనకి లో హెడ్ కానిస్టేబుల్ బాబు, సిబ్బంది మల్లయ్య శ్రీనివాస్ తదితరులున్నారు.

# కేజీకేఎస్ జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా 'పబ్బ ఉమ' నియామకం



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఏప్రిల్ 04 :** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ముచ్చర్ల నాగారం గ్రామానికి చెందిన పబ్బ ఉమ రాజేందర్‌గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.మహిళలభాగస్వామ్యం అభినందనీయమని ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కుల వృత్తిని కాపాడడంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా బాధ్యత తీసుకోవడం, సంఘ బలోపేతానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.మహిళల భాగస్వామ్యం సంఘానికి మరింత బలాన్నిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తన నియామకంపై పబ్బ ఉమ రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి. రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బండి రంజిత్ గౌడ్, హసన్‌పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు మోటపోతుల రాజు, సంతోష్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

# దేశీయ పర్యాటక వ్యయం పై సర్వే



**చురకలు ప్రతినిధి పూర్ ఏప్రిల్ 4 :**

మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజున దేశీయ పర్యాటక వ్యయం పై జాతీయ గణాంక శాఖ అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించారు. దీనితో ప్రయాణ గృహ సర్వే తో ప్రజా రవాణా వినియోగంపై దీంతో పూర్తి సమాచారం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కార్యదర్శి మధుకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# సిరిసిల్లలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 :** సిరిసిల్ల పట్టణంలోని 4వార్డులో ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శనివారం ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎలిగేటి రూప రాము లకు కేకే మహేందర్ రెడ్డి నూతన వస్త్రాలను బహుకరించారు.ఇందిరమ్మ ఇంటిని తమకు ఇష్టమైన రీతిలో నిర్మించుకున్నందుకు వారిని ఆయన అభినందించారు.ఇందిరమ్మ ఇళ్లను సిరిసిల్ల పట్టణంలో త్వరితగతిన పూర్తి చేసుకుని ఈ నెలాఖరు లోగా గృహప్రవేశాలు చేసుకునే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆయన కోరారు, ఇల్లు లేని నిరుపేదలం తమకు ఇందిరమ్మ ఇల్లు రెండో విడుత మంజూరు చేయాలని నాలుగో వార్డ్ కు చెందిన మహిళలు కేకే మహేందర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ స్వరూప నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ సుల్తానా తాజ్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఫ్లోర్ లీడర్ యెళ్ళే లక్ష్మీనారాయణ , మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డం నరసయ్య , కౌన్సిలర్లు కూనపాటి శ్రీశైలం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ దేవదాసు గొప్ప దేవయ్య ఇప్పపుల లక్ష్మణ్ బండారి బాల్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మాజీ మావోయిస్టు నేత మల్ల రాజిరెడ్డి పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 04 :** మాజీ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి మంథని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన స్వగ్రామం చేరుకొని బంధువులు, కుటుంబ సభ్యులు సన్నిహిత మిత్రులను కలిసి పలు విషయాలపై చర్చించారు.వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు ప్రాంతీయ పరిస్థితులు, వ్యక్తిగత విషయాలు, పాత జ్ఞాపకాలు గురించి మాట్లాడుకున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత మంథని ప్రాంతానికి వచ్చిన మల్ల రాజిరెడ్డి,తనకు పరిచయమైన పలువురిని ఆప్యాయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు ఆయనను కలిసి పరస్పరం అభివాదాలు చేసుకున్నారు. బంధుమిత్రులతో కలిసి కూర్చొని కుటుంబ విషయాలు, సామాజిక పరిస్థితులు తదితర అంశాలపై సాధకబాధకాలను తేల్చుకున్నారు.మాజీ మావోయిస్టు నాయకుడిగా ఒకప్పుడు ప్రాధాన్యం పొందిన మల్ల రాజిరెడ్డి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడుపుతున్నారు.

# రొంపికుంట గ్రామాన్ని సందర్శించిన వైద్య విద్యార్థులు






**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 4 :** రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2025(మొదటి సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం(ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) కమాన్పూర్ మండలం లోని రొంపికుంట గ్రామం యందు చేపట్టడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో బాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగినది.వైద్య విద్యార్తలు తాము దత్తత తీసుకున్న కుటుంబాల ను సందర్శించి వారియొక్క ఆరోగ్య సమాచారం మరియు కుటుంబ ఆర్థిక స్తితిగతులు ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించడం జరిగినది.వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది. ఈ సర్వే కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ పర్యవేక్షించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్.ఇన్చార్జి డాక్టర్ అఖిల్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. డాక్టర్ మహేష్-ఎస్సార్ , డాక్టర్ సుచరిత ట్యూటర్, గ్రేడ్ వన్ ఎం ఎస్ డబ్ల్యూ పి.రవిందర్ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సబ్సెంటర్ ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా రథోత్సవం

**-రథోత్సవం పై కొలువుదీరినసీతారాముడు**
**-భక్తులతో నిండిపోయిన గంభీరావుపేట**
**-స్వామి వారిని దర్శించుకున్న పలువురు సర్పంచులు రాజకీయ నాయకులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతు న్నాయి. శనివారం రోజు స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి రథోత్సవం కన్నుల పండగ సితార బజార్ వీధుల గుండా నిర్వహించారు. భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలు భక్తుల,రామనామ స్మరణతతో స్వామి వారిని ఊరేగింపులు జరుగుతున్నాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలువురు సర్పంచులతో పాటు, తెలంగాణ జాగృతి నాయకుడు కూర సురేష్, తోపాటు రాధాకృష్ణ శర్మ,తో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు, ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సయ్య సార్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంనికి చుట్టుపక్కల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి హాజరయ్యే భక్తజనానికి అన్ని విధాల ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.అంతేకాకుండా రథోత్సవం సందర్భంగా భక్తకోటికి మజ్జిగ ప్యాకెట్లను దేవదాస్ గౌడ్ పంపిణీ చేశారు త్రాగునీరు,పులిహోర దాతలుగా నిలిచిన,యువసేనయూత్,వారందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.ఈ బ్రహ్మోత్స వాలకు సహకరించిన ఆలయ కమిటీ, ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు, ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రతి భక్తులకు ఉంటాయని తెలిపారు.



# నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు

**-ఆకస్మిక వాహన తనిఖీలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఏప్రిల్ 4 :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జి ఎం ఆఫీస్ వద్ద, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి, పలు ప్రాంతాలలో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## కిశోర బాలికలకు హెచ్‌విపి వ్యాక్సిన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 4 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికల హెచ్ వి పి వ్యాక్సిన్ ఇచ్చే ప్రక్రియను స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ శనివారం ప్రారంభించారు.కాగా ఈ వ్యాక్సిన్ తో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ కొరకు వేశారు.14-15సంవత్సరాల వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసించుచున్న బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది అని డాక్టర్ చందన తెలిపారు.భవిష్యత్తులో మహిళల్లో క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేయడం జరుగుతోందని డాక్టర్ చందన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఎంఈఓ ఇల్లంతుల విజయకుమార్, ఉప సర్పంచ్ రఫీ సోహెల్,వార్డు సభ్యుడు మెరుగు కుమార్, ఏఎన్ఎం బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 4 :** కేరళ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని మంథని నియోజకవర్గానికి చెందిన నాయకులు శనివారం కేరళ లోని ఎర్నాకులం లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని కలిసి ప్రచారానికి బయలుదేరారు.ఈ ప్రచార బృందంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ , కమన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్ , ఎల్లె రామ్మూర్తి , చంద్రపాల్ , ఇనగంటి రామారావు , పీట్ల గోపాల్ , అంబీరు శ్రీనివాస్ , తీగల సమ్మయ్య , ఎరుకల ఓదెలు , అస్లాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గరాజేశ్వర తండా గ్రామం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు కాగా సీసీ రోడ్డు కు సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాస్య నాయక్ రమేష్ శైలజ కైలాస్ సంత్రి నజం రమేష్ రాజునాయక్ గ్రామస్థులు దేవేందర్ లాల్య మురళి రాజు రవి రాజేందర్ పిఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత

**-డంపింగ్ యార్డ్‌లతో విపరీతమైన కాలుష్యం**
**-ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు**
**-మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**
**-హుజరాబాద్‌లో జేఏసీ శిబిరాన్ని సందర్శించిన ఈటెల**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 4 :** డంపింగ్ యార్డ్ నిర్మాణం పేరిట ప్రజల జీవితాలతో చెలగాటం ఆడద్దని..పిచ్చి పిచ్చి వేషాలు వేయొద్దు.. నంగనాచి మాటలు మాట్లాడొద్దు.. మొసలి కన్నీరు కార్చొద్దు..ఖబర్దార్ అని మాజీ మంత్రి ఈటల రాజేందర్ హెచ్చరించారు.హుజురాబాద్ మండలం సిరిసపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిరసిస్తూ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షల శిబిరాన్ని ఈటెల శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆవేశంగా మాట్లాడారు.డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని,అది 2022లో మంజూరు చేశామని చెప్తున్నారు.కానీ ఆనాడు తాను అధికార పార్టీలో లేనని,తన ప్రోటోకాల్‌ని ఉల్లంఘించారని,ఎన్నో జీవోలను నాటి ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆయన పరోక్షంగా బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. సిరిసపల్లిలో నిర్మించే డంపింగ్ యార్డ్ ద్వారా వాతావరణ జల కాలుష్యం విపరీతంగా ఉంటుందని తద్వారా ప్రజలు రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటారని దాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాదులోని జవహర్‌నగర్ బాలాజీ నగర్‌లలో డంపింగ్ యార్డ్ల ఫలితంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని దానికి తాను ప్రత్యక్ష సాక్షి నని ఆయన అన్నారు. ప్రజలు నీళ్లు తాగే పరిస్థితి లేదని వండుకొని తినే పరిస్థితి అక్కడ లేదని వచ్చే కొద్దిపాటి ఆదాయం మందులు కొనుక్కోవడానికి సరిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చెత్త ప్లాంట్ల నుండి వచ్చే కలుషిత నీటి వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయని అన్నారు. ఇక్కడి ప్రజలు జేఏసీ కోరితే తాను డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగు తున్న ఉద్యమానికి నాయకత్వం వహిస్తా నని ఆయన స్పష్టం చేశారు.చెత్త ప్లాంట్ వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా ఎవరు లబ్ధి పొందుతారు అన్న విషయం లోకి తాను వెళ్లదలుచుకోలేదని ఆయన అన్నారు.

**హుజురాబాద్‌కు మీరు ఇచ్చే గిఫ్ట్ ఇదేనా..?**

తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ జిల్లాకు హుజురాబాద్ అండగా నిలిచిందని, అలాంటి ప్రాంతానికి చెత్త ప్లాంట్ ను బహుమతిగా ఇస్తున్నారా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. హుజురాబాద్ లో ఏం జరుగుతుందో తనకు ప్రతిరోజు తెలుస్తోందని అన్నారు .డంపింగ్ యార్డ్ పోరాటం పేరిట కొంతమంది గ్లామర్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.తాను రాజకీయాలు మాట్లాడేందుకు ఇక్కడికి రాలేదని.. ఉన్నది ఉన్నట్లుగానే మాట్లాడతానని ఆయన స్పష్టం చేశారు. ఏది న్యాయం ధర్మమో ప్రజలు గుర్తించాలని.. తాను ఉద్యమాల్లోనే పుట్టి పెరిగానని.. ఎవరికి భయపడనని.. వారి జేజమ్మతో పోరాడే శక్తి తనకు ఉందని.. డంపింగ్ యార్డ్ లకు వ్యతిరేకంగా తానే సుప్రీంకోర్టులో కేసులు కూడా వేశానని వివరించారు. 25 ఏళ్లుగా ఇక్కడే ఉన్నానని.. ఇక్కడే పుట్టి పెరిగానని..ఎన్నో కేసులు ఎదుర్కొ న్నానని.. రైలు పట్టాలపై నిద్రించానని ఈటెల గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క,బిజెపి నేతలు జేఏసీ నాయకులు పోలాడి రామారావు, పలకల ఈశ్వర్ రెడ్డి, స్థానిక బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యులతో ఐడీఓసీలో సమావేశం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డంనగేష్ ఆదేశించారు.యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆద్వర్యంలో 93వద్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ నుండగా,సంఘాల కార్యదర్శులు, సెంటర్ల ఇంచార్జిలు,ట్యాబ్ ఆపరేటర్లతో కొనుగోలుపై జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలుకు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలని, నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని,అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాలని,కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ,జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి ఘోర ప్రమాదం...!

**- ప్రమాదంలో యువ సింగరేణి ఉద్యోగి మృతి**
**- విషాదంలోనూ నేత్రదానం**
**- ఇద్దరికీ చూపునిచ్చే మహోన్నత నిర్ణయం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 4 :** గోదావరిఖని పట్టణంలో శు క్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. యువ సింగరేణి ఉద్యోగి ప్రాణాలు కోల్పోగా,మరో ముగ్గురు గాయాల పాలయ్యారు.అయితే ఆ దుఃఖంలోనూ మృతుని కుటుంబం తీసుకున్న నేత్ర దానం నిర్ణయం మానవత్వానికి నిలు వెత్తు నిదర్శనంగా నిలిచింది. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన ఏల్పుల శ్రీధర్ అనే సింగరేణి యువ ఉద్యోగి, తన స్నేహితులతో కలిసి ఓ కార్యక్రమా నికి హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్నారు.శుక్రవారం అర్ధరాత్రి రాజేష్ టాకీస్ వైపు నుంచి గోదావరిఖని మున్సిపాలిటీ కార్యాలయం దిశగా కారులో వెళ్తుండగా,వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైంది.ఈ ఘటన లో శ్రీధర్ తీవ్ర గాయాలతో అక్కడి కక్కడే మృతి చెందాడు.కారులో ఉన్న మిగతా ముగ్గురు స్నేహితులు తీవ్ర గాయాలతో బయటపడ్డారు.ఇదిలా ఉండగా, క్రిధర్ మృతితో శోకసంద్రం లో మునిగిపోయిన కుటుంబ సభ్యులు గొప్పమనసు చాటుకున్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు సూచనతోపాటు గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ అవగాహన కల్పించ డంతో,మృతుని నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.దీంతో జీజీహెచ్ ఆసుపత్రి మార్చురీలో శ్రీధర్ కార్ని యాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.ఈ నేత్ర దానం ద్వారా ఇద్దరికీ చూపు లభించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యుల మానవత్వాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

## గోదావరిఖనిలో కారు ప్రమాదం

**-ఒకరు మృతి,ముగ్గురికి గాయాలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని)ఏప్రిల్ 04 :** గోదావరిఖని మార్కండేయ కాలనీలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. వివరాల ప్రకారం మార్కండేయ కాలనీ నివాసి వేల్పుల శ్రీధర్ తన స్నేహితులు తడకల మహేందర్,మాలోతు శ్రీకాంత్, లక్ష్మణ్‌లతో కలిసి ఒక ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది.రాజేష్ థియేటర్ వైపు నుండి మున్సిపల్ కార్యాలయం వైపు మాలోతు శ్రీకాంత్ నడుపుతున్న ఐ 20 కారు టి ఎస్ 22 ఎఫ్ 3419 అతివేగంగా వెళ్లడంతో అదుపుతప్పి గజలక్ష్మి ఎంటర్ప్రైజెస్ దుకాణం ఎదుట ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లి నిర్మాణ సామగ్రిని ఢీకొని పక్కనే ఉన్న చెట్టు, కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న వేల్పుల శ్రీధర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా,మాలోతు శ్రీకాంత్,తడకల మహేందర్, లక్ష్మణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.శ్రీధర్ మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించగా,గాయపడిన వారిని సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు పంపించారు. మృతుడు శ్రీధర్‌తో పాటు గాయపడిన ముగ్గురూ సింగరేణి సంస్థలో ఉద్యోగులు గా పనిచేస్తున్నట్లు సమాచారం.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎల్పుల శ్రీధర్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## బాబా సన్నిధిలో విష్ణు సహస్రనామ పారాయణం

**-ప్రతి శనివారం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 4 :** ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో మహిళలు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ప్రతి శనివారం సాయంత్రం 6:00 నుండి 7 గంటల వరకు బాబాకు ఎంతో ఇష్టమైన విష్ణు సహస్రనామ పారాయణం చేయాలని సంకల్పంతో పట్టణంలోని మహిళా భక్తులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం కాగడ హారతి, మధ్యాహ్నం మధ్యాహ్నం హారతి, సాయంకాల హారతి అలాగే రాత్రి నిర్వహించబడే శేజ హారతితో పాటు ప్రతి గురువారం పట్టణ పురవీధుల గుండా బాబా పల్లకి సేవా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అవధానుల సీత, అవధానుల పద్మ, నల్లగొండ రాధా, జలవంచ మాధురి, అవధానుల ప్రసన్న, నల్లగొండ రాధ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష

**-పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు**
**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**




**చురకలు ప్రతినిధి,ఖమ్మం, ఏప్రిల్ 04 :** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు.అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధం గా ప్రభుత్వం జర్నలిస్టులకోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతం లో ఎన్నడూలేనివివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష,నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలాఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్,ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా టిబిజేఏ అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా,కార్యదర్శి కాసోజుశ్రీధర్ , టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్,కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్,కార్యదర్శి కప్పల మధు,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆన్తోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, కార్యదర్శి చెరుకుమల్లి సతీష్,జిల్లా ఈసీ మెంబర్స్ కుంభం రవికుమార్, నాగేశ్వరరావు, నాగకృష్ణ, మామిడాల వీరబాబు, మహమ్మద్ షకీల్ పాషా, లింగాల రామ్మూర్తి,ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామకృష్ణ బాబు,కల్లేపల్లి లింగయ్య, స్వాతి,శివ,జగదీష్,గౌరవ ప్రధాన సలహాదారుడు జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మంజిల్లా నూతన అధ్యక్షుడుగా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా ఆర్వపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్‌లతో పాటు పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక జరిగింది.సమావేశంలో పాల్గొన్న సభ్యులంతా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## సిబిసిఐడి విచారణకు
# హాజరైన ఎమ్మెల్యే కౌశిక్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 4 :** హైదరాబాదులో సి బి సిఐడి విచారణకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి శనివారం హాజరయ్యారు.జనవరిలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వీణ వంకలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా ఆయన ప్రతి ఘటించారు.అలాగే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆ సందర్భంగా కౌశిక్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి శాలిని రెడ్డిని కూడా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భం గా కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు అయింది.ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని సిబిసిఐడి విచారణకు ఆదేశించింది.గతంలో సి బిసిఐడి అధికారులు వీణవంకకు వెళ్లి విచారణ జరిపారు.ఇదిలా ఉంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తనపై కక్ష తీర్చుకునేందుకే సి బి సి ఐ డి కేసు పెట్టారని ఆరోపించారు.ఆ కేసును కూడా సిబిసిఐడి ప్రభుత్వానికి అనుకూలంగా తనకు వ్యతిరేకంగా విచారణ చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల హామీలను గురించి ప్రశ్నిస్తున్నందుకే తనను కేసులతో వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. సుమారు రెండు గంటలకు పైగా కౌశిక్ రెడ్డిని పోలీసులు విచారించినట్టు తెలుస్తోంది. తదుపరి కేసు విచారణ ఎలా ఉంటుందోననే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ఎన్నికల రాజకీయాలపై 'పాతమాటే'



**-ఓట్ల రాజకీయాల వైపు చూడం**
**-ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తాం**
**-పూర్వ మావోయిస్ట్ మల్లా రాజిరెడ్డి**

**చురకలు ప్రత్యేక ప్రతినిధి ఏప్రిల్ 4 :** పార్లమెంటరీ రాజకీయాలు, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, పరిస్థితుల గురించి మాట్లాడడానికి ఇక్కడికి రాలేదని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తెలిపారు.రాజిరెడ్డి తన బిడ్డ ప్రేమలత,అల్లుడు ఖాసిం తో కలసి శుక్రవారం ఉదయం మంథని కి వచ్చారు.తాను పుట్టి పెరిగిన ప్రాంతం లో పర్యటించారు.ఇందుకోసమే వచ్చానని చెప్పారు.జనారణ్యంలోకి వచ్చిన ఆయన మొదటి సారి మంథనికి వచ్చారు. శనివారం మంథనికి చేరుకున్న ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మూల సరోజన ఇంట్లో కొద్దిసేపు ఉన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాజిరెడ్డి శక్తి మేరకు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు.ఆ తరువాత స్వగ్రామమైన శాస్త్రుల్లపల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన్ను కలిసిన కొంతమందితో మాట్లాడిన రాజిరెడ్డి తనకు పరిచయం ఉన్న వారి గురించి వాకబు చేశారు.

**రాజకీయాలకు దూరం...**

రాజకీయాలకు దూరంగా ఉంటానని, ఎన్నికల్లో పాల్గొనేది లేదని మల్ల రాజిరెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీ పెట్టే ఉద్దేశ్యం కూడా లేదని కుండబద్దలు కొట్టారు.మంథనిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలు,సమాజ సేవలో భాగస్వామ్యం అయ్యే విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవల్సి ఉందన్నారు.ఈ ప్రతిపాదనను ఇప్పటికే ప్రభుత్వం ముందు ఉంచినట్టుగా వెల్లడించారు.చాలా కాలం పాటు విప్లవోద్యమంలో పని చేసి బయటకు వచ్చానని, బంధువులను కలిసేందుకు మాత్రమే వచ్చానని వెల్లడించిన ఆయన లీగల్ గా పని చేసేందుకు అనుమతిస్తే ఆలోచిస్తామన్నారు.

**46 ఏళ్లకు...**

46 ఏళ్ల తరువాత మల్ల రాజిరెడ్డి తన స్వగ్రామానికి వచ్చారు.1999 జనవరిలో రాత్రి పూట వచ్చి వెళ్లానని ఆ తరువాత ఇప్పుడే వచ్చానన్నారు. తాను అన్ని విషయాలు అవసరమైనప్పుడు చెబుతానని తెలిపారు.అయితే లొంగిపోయిన తరువాత తమపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయో చూడాలి అని ఆయన అన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా
# మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 :**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ఈఆర్‌ఓలు, ఏ ఈ ఆర్‌ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామని తెలిపారు, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించామని తెలిపారు.మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. త్వరలోనే లక్ష్యసాధనకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

